


మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం
ఆదివారం 5 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2




# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి





భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఏపీఎంలతో కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోని ముఖ్య అంశాలను అధికారులకు వివరించారు. ఈ వానాకాలంలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం, త్రాగునీరు, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అంశాల్లో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వీబీజీ రాంజీ పథకం కింద ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. పెంచిన పనిదినాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ, ఇంకుడు గుంటల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పొదుపు సంఘాల రుణాల బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, జెడ్పీ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డీఈఓ అశోక్, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్,బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్ ఉప్పల రమేష్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి, కంచకట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి, మన్యం యాదగిరి, దున్న శ్యామ్, జిల్లా కార్యదర్శి టీఎన్జీవోస్ యూనియన్,స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా కృషి చేయాలి






భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల నుండి కోర్టు విధుల పర్యవేక్షణ కోసం పనిచేస్తున్న కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు విధుల నిర్వహణకు సంబంధించి సలహాలు సూచనలు అందించారు, పనిలో నాణ్యత, పారదర్శకత ఉండాలని అని అన్నారు, పెండింగ్ ఉండకుండా పని చేయాలి, కోర్టు వారెంట్, సమన్ లు సకాలంలో అందజేయాలి, సిబ్బంది కోర్టులలో సమన్వయంగా, సమయపాలనతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసుల స్థితిగతులను రికార్డులలో, అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులకు ప్రవేశపెట్టి కేసులు పరిష్కారం అయ్యేలా పనిచేయాలని సూచించారు. కేసుల్లో త్వరితగతిన నేరస్తులకు శిక్షలు అమలు అయితేనే క్షేత్రస్థాయిలో నేరాలను అదుపు చేయవచ్చు అని సూచించారు. లక్ష్యంతో పని చేయాలని కోర్టు అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేసుకోవాలని సూచించారు.ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా

## -జిల్లా రవాణా శాఖ అధికారిని కలిసిన బీఆర్టీయూ జిల్లా,పట్టణ, ఆటో కార్మిక నాయకులు

భానుపురి/సూర్యాపేట టౌన్



ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి తెలిపారు. శనివారం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా, పట్టణ, ఆటో యూనియన్ నాయకులు ఆర్టీవో కార్యాలయంలో నూతనంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆటోలకు సంబంధించిన పర్మిట్, ఫిట్నెస్, లైసెన్స్ మొదలగు అంశాలపై ఆటో కార్మికులు తమ సమస్యలు విన్నవిచ్చుకోగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు ఆటో జిల్లా అధ్యక్షులు కుర్రి సైదులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఇటీవల ఓ స్కూల్ పంచాయతీ విషయంలో స్కూల్ యజమాన్యానికి, స్థానిక నాయకులకు ఉన్న వివాదం లో ఆటో కార్మికులను బలి చేయడం దుర్మార్గమన్నారు. ఇలాంటి సంఘటనలను ఆటో యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు..ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ జిల్లా ఉపాధ్యకులు గుండె వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పెరమళ్ళ లింగయ్య ,పట్టణ అధ్యక్షులు ఖుషి వెంకన్న,,పట్టణ ప్రధాన కార్యదర్శి ముదిరాజ్ శ్రీను పట్టణ ఉపాధ్యకులు భూక్య నరేష్ ఆటో డ్రైవర్లు సిహెచ్ వెంకయ్య, లింగమల్లు,వెంకన్న , మట్టయ్య, ఉపేందర్, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా ఉండాలి

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం.



సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు పోలీస్ పరేడ్‌ను (శనివారం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ హాజరై సిబ్బంది నుండి గౌరవ వందనం (సలామీ) స్వీకరించి, పరేడ్‌ను నిశితంగా పరిశీలించారు. పరేడ్ అనంతరం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో 'పోలీస్ దర్బార్' నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిబ్బంది తమకు ఎదురవుతున్న విధి నిర్వహణ పరమైన, వ్యక్తిగత సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సావధానంగా విన్న విని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ, మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి సి.వి.ఆనంద్ ప్రజలకు పోలీస్ సేవలు అందించే విషయంలో, నేరాల నిరోధంలో బాగా పని చేసే పోలీసులకు క్షేత్ర స్థాయిలో అభినందనలు తెలుపుతూ, రికార్డ్స్ అందిస్తున్నారు అన్నారు. సిబ్బంది అందరూ వివాదాలకు దూరంగా ఉంటూ ప్రజలకు, బాధితులకు ఉత్తమైన పోలీసు సేవలు అందించాలి, గౌరవంగా ఉండాలి అన్నారు. సామాన్యుల, బాధితుల పక్షాన నిలవాలని, నేరాలకు పల్పడేవారిపట్ల, చటాన్ని ఉల్లంఘించే వారిపట్ల చట్టపరంగా కఠినంగా వ్యవహరించాలి అన్నారు. వ్యక్తిగతమైన క్రమశిక్షణ, వృత్తిపరమైన క్రమశిక్షణ కలిగివుండాలి అని కోరారు. ఈ వారాంతపు పరేడ్ ద్వారా పోలీసు పని తీరుపై "పోలీస్ సిబ్బందిలో పరస్పర సమన్వయం, క్రమశిక్షణ మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. సమాజంలో పోలీస్ శాఖకు ఒక ప్రత్యేకమైన స్థానం, గౌరవం ఉన్నాయి. ప్రజలు మనం ధరించే యూనిఫాంను గౌరవిస్తారు. కాబట్టి సిబ్బంది అందరూ నిబంధనల ప్రకారం చక్కని యూనిఫాం ధరించి, గౌరవప్రదంగా ప్రజలకు సేవలు అందించాలి. పోలీస్ అంటే సమాజంలో శాంతిభద్రతలకు ప్రతీక మాత్రమే కాదు, ప్రజలకు ధైర్యం మరియు భరోసా కల్పించే వ్యవస్థ" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, ఆర్మ్‌డ్ రిజర్వ్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్.ఎస్ఐ లు, ఎస్ఐ లు, ఏఆర్ విభాగపు అధికారులు మరియు పోలీస్ సిబ్బంది, సూర్యాపేట టౌన్ పీస్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఆత్మకూరు, సూర్యాపేట రూరల్, పెనపహాడ్, చివ్వేంల స్టేషన్ల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొడ్డికొమురయ్య ఆశయాలే నేటి పోరాటాలకు స్ఫూర్తి

భానుపురి /సూర్యాపేట టౌన్

దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరి, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగం వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలకు పోరాట స్ఫూర్తిని నింపిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విజయాల్లో ఆయన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన ఆ పోరాటం నేటికీ ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తోందని చెప్పారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ పోరాటంలో నారువేలమంది



అమరులయ్యారని, 3000 గ్రామాలు వెట్టి నుండి విముక్తి అయ్యాయని గుర్తు చేశారు. నేడు రైతులు, వ్యవసాయ కార్మికులు, దళితులు, గిరిజనులు, కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల జీవన సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని, దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, వీరబోయిన రవి, నాయకులు మామిడి సుందరయ్య, దోసపాటి శ్రీనివాస్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల – చలో ఇందిరా పార్క్



భానుపురి/సూర్యాపేట టౌన్

మాల మహానాడు జేఏసీ సూర్యాపేట ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు మాలల రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ మాలల మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రిక ఆవిష్కరణ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించడం జరిగినది. మాల నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై అన్ని జిల్లాల నుండి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జేఏసీ జిల్లా కో కన్వీనర్ కట్ట సైదులు , జిల్లా కో కన్వీనర్ కట్ల మురళి, రాష్ట్ర నాయకులు జంగం కర్ణాకర్, తుమ్మ కొమ్మ విజయ్ , గండమల్ల విజయ్ కుమార్, పెరుమాళ్ళ సుధాకర్ , కట్ట నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పటేల్ రమేష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వెలుగు వెంకన్న



భానుపురి/హైదరాబాద్

సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, వెలుగు వెంకన్నశనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి వెలుగు వెంకన్న ను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ళ మధు మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లల రమేష్ నాయుడు పలగాని కృష్ణ మేగ్య తండా సర్పంచ్ రాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్దాస్ దేవేందర్ చిలుముల గోపాల్ రెడ్డి యాట ఉపేందర్ పానుగంటి మల్లారెడ్డి ధరవత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ దోపిడీ వ్యవస్థను నిర్మూలించడమే దొడ్డి కొమరయ్యకు మనం అర్పించే నిజమైన నివాళి





భానుపురి/సూర్యాపేట టౌన్

వర్గ దోపిడీ వ్యవస్థను కూల్చివేసి, ఆమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య కన్న కళలను సాకారం చేద్దామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ కామ్రేడ్ లెనిన్ నగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ నాటి తెలంగాణలో పటేల్, పట్వారి,భూస్వామి, దేశముఖ్ ల దోపిడీ దౌర్జన్యాలు విపరీతంగా ఉండేవని, బాంచన్ దొర, నీ కాల్మొక్త అంటూ నాడు అణగారిన ప్రజానికం తమ కాళ్ళ చెప్పులను చేత పట్టుకొని, దొరలు ఎదురుగా వస్తే తప్పుకొని పోయే దౌర్భాగ్యపు పరిస్థితి ఉండేదని ఆవేదన చెందారు. అలాంటి పరిస్థితిని ఎదిరించడం కోసం ఆనాడు ఆంధ్ర మహాసభ ఏర్పడ్డదని , ఆ మహాసభ ఏర్పాటులో కడవెండి గ్రామం కీలకపాత్ర పోషించిందని, ఆ గ్రామంలో దొడ్డి కొమరయ్య అన్న దొడ్డి మల్లయ్య, ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని గ్రామంలో ఊరేగింపు తీస్తుండగా, ఆ ఊరేగింపులో అగ్రభాగాన నిలిచిన కామ్రేడ్ దొడ్డి కొమరయ్యను విసునూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్నారని, దొడ్డి కొమరయ్య రక్తతర్పణతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి 3000 గ్రామాలలో ఎర్రజెండాలు ఎగరవేసి గ్రామ స్వరాజ్యాలను స్థాపించుకున్నారని ఆయన అన్నారు. అలా విముక్తి ప్రాంతంగా ఏర్పడుతున్న తెలంగాణను, నాటి నెహ్రూ –పటేల్ సైన్యం రజాకార్లను అణచివేసేలి పేరుతో తెలంగాణలో ప్రవేశించి కమ్యూనిస్టులను ఊచకోత కోసి ఉద్యమాన్ని అణచివేసినారని ఆవేదన చెందారు.

# మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ కు పుట్టినరోజు వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్



47వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కౌన్సిలర్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు గోపాల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచు 2000 సంవత్సరంలో ఎస్వీ డిగ్రీ కళాశాలలో లో డిగ్రీ చేస్తున్న రోజుల నాటి నుండే ఎన్.ఎస్.యూ లో పార్టీ కార్యక్రమాలు చురుకుగా నిర్వహించేవారని, రాజకీయాలపై మక్కువతో యూత్ కాంగ్రెస్ ను సూర్యాపేట లో బలపరచడంలో ముఖ్య పాత్ర వహించారని తెలిపారు..కౌన్సిలర్ గా వార్డు అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలియచేశారు.

# ఆర్య వైశ్య ఆణి ముత్యం రోశయ్య

భానుపురి/తుంగతుర్తి



తుంగతుర్తి మండలకేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద కీ శే. కొణిజెటి రోషయ్య మాజీ ముఖ్యమంత్రి జయంతి కార్యక్రమం మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ ఏర్పాటులో ఎనలేని కృషి చేశారని అన్నారు. సమకాలిన రాజకీయాల్లో ముఖ్యమంత్రిగా. ఆర్థిక మంత్రిగా.. గవర్నర్ గా అత్యంత ఎత్తుకు ఎదిగినప్పటికి ఒదిగి ఉండి ప్రజలకుంసేవలశీదించారని అన్నారు. వారి యొక్క సేవలు అజరామరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు సంతోష్. కేదారి. వీరయ్య. సత్యనారాయణ. అశోక్. శ్రీనివాస్. నాగన్న. వినయ్. సుభాష్.. తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక కోలాటం



భానుపురి/సూర్యాపేట కల్చరల్

మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక కోలాటం అని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వహక అధికారి ఏం.లక్ష్మణ రావు తెలిపారు. శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సూర్యాపేట నందు నల్లగొండ జిల్లా శాలిగౌరారం గ్రామ వాస్తవ్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కోలాట బృందం వారిచే కోలాటం ప్రారంభ సందర్భముగా మొట్టమొదటిసారిగా శ్రీ స్వామి వారి సన్నిధిలో కోలాటం వేసి భక్తులను నుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా దేవస్థానం కోలాట బృంద మాస్టార్లు సిహెచ్ లక్ష్మీనారాయణ వరుణ్ తేజ్ లను చిరు సన్మానం చేయడమైనది. ఈ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు, నాగ బండి లక్ష్మీ కాంత్ ,బోనగిరి వెంకన్న, కోటేరు భారతి, తెడ్ల పల్లవి, ఎమ్.శరత్ చంద్ర భక్తులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.

భానుపురి/యాదాద్రి భువనగిరి

దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిందామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని ఆయన అడుగుజాడలలో పనిచేసే అవకాశం లభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమరయ్య మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలైన సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

